A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

APTEL 2023/16425

సంచిక :01 సంపుటి : 184 మంగళవారం 06 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

## వైసీపీని బంగాళాఖాతంలో కలపడానికి

# ప్రజలంతా సిద్ధం కావాలి.








ఆంధ్ర ప్రగతి అనకాపల్లి/ పశ్చిమగోదావరి ఫిబ్రవరి 05:

రాష్ట్రంలోని మూడు ప్రాంతాల ప్రజలు ఫ్యానుకు ఉన్న 3 రెక్కలను ముక్కలుగా విరగొట్టాలని చంద్రబాబు కోరారు.బాదుడే బాదుడు అనే రెక్కను పీకడానికి కోస్తా ప్రజలు, హింస, దోపిడీ రెక్కను తుక్కుతుక్కు చేయడానికి రాయలసీమ ప్రజలు, మొండి ఫ్యానును జగన్ చేతికి ఇచ్చి వైసీపీని బంగాళాఖాతంలో విసిరేయడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధం కావాలని చంద్రబాబు కోరారు.అనకాపల్లి జిల్లా మాడుగుల, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని చింతలపూడిలో సోమవారం రా..కదలిరా బహిరంగ సభల్లో చంద్రబాబు నాయుడు ప్రసంగించారు.ఎన్నికలకు సిద్ధం అని జగన్ తన సభల్లో అంటున్నారు..కానీ ఓటమి భయంతో పూర్తిగా సందిగ్ధంలో ఉన్నాడని తెలుగు దేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. జగన్ టికెట్లు ఇస్తున్నా పోటీకి అభ్యర్థులు దొరకడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.జగన్ బటన్ నొక్కడం వల్లే 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయన్నారు. జాబ్ కేలండర్ కు జగన్ ఎందుకు బటన్ నొక్కలేదో సమాధానం చెప్పాలని ఆయన కోరారు.మద్య నిషేధం,సీఎవిస్ రద్దు హామీలకు బటన్ ఎందుకు నొక్కలేదో చెప్పాలన్నారు.వచ్చే ఎన్నికల్లో ఓటుతో ప్రజలు నొక్కే బటన్ తో జగన్ ఇంటికెళ్లడం ఖాయమని చంద్రబాబు చెప్పారు. రానున్న ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధించి ప్రజల ప్రభుత్వాన్ని స్థాపిస్తామన్నారు.ఈ తుఫానులో వైసీపీ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని చంద్రబాబు ధీమాను వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి 124సార్లు బటన్ నొక్కానని గొప్పగా చెబుతున్నాడు. బటన్ నొక్కుడు కాదు.... దాని చాటున నీ బొక్కుడు ఎంతో చెప్పు అని ఆయన ప్రశ్నించారు.జగన్ బటన్ నొక్కడం వల్ల తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెరగడంతో పేదవాళ్లు నష్టపోయారన్నారు.తమ పాలనలో ఒక్కసారి కూడా కరెంటు ఛార్జీలు పెంచని విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. జగన్ పాలనలో ఒక్కో కుటుంబంపై రూ.8లక్షల అప్పు పెరిగిందని ఆయన ఆరోపించారు.ధనదాహంతో ఉత్తరాంధ్రను ఊడ్చేశాడని చంద్రబాబు సీఎం పై ఆరోపణలు చేశారు. 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే విశాఖ రైల్వే జోన్ ఇప్పటికే పూర్తయ్యేదని చెప్పారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసే పరిస్థితి వస్తే జగన్ రెడ్డి కనీసం ఒక్క మాట మాట్లాడలేదని చంద్రబాబు విమర్శించారు.టీడీపీ పాలనలో ఇలాంటి పరిస్థితి వస్తే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి డబ్బులిచ్చి ముందుకు నడిపించాం తప్ప ప్రైవేటీకరణ కానివ్వలేదన్నారు. జగన్ రెడ్డి వై నాట్ 175 అంటున్నాడు...కానీ మేం అంటున్నాం...వై నాట్ పులివెందుల అని చంద్రబాబు చెప్పారు. జగన్ రెడ్డికి అభ్యర్థులు దొరకడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. 6లిస్టుల ద్వారా 85మందిని మార్చాడన్నారు. కొంత మంది జగన్ రెడ్డి ఆదేశాలను చెత్తబుట్టల్లో వేసిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. జగన్ రెడ్డి సిద్ధం పేరుతో రాష్ట్ర ప్రజలను సందిగ్ధంలో పడిపోయాడు. జగన్ రెడ్డికి అధికారం పిచ్చోడి చేతిలో రాయిలా వాడుతున్నాడన్నారు. జగన్ రెడ్డిని ఓడించడానికి నిరుద్యోగులు, మహిళలు, రైతులు, పేదవాళ్లు, ఎస్సీ, బీసీ, మైనారిటీలు స్టార్ క్యాంపెయినర్లుగా మారాలని చంద్రబాబు కోరారు.

# జనసేన ట్రాప్‌లో వైసిపి..!!




ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 05:

జనసేనది ఏముంది.? ఓ నాలుగైదు సీట్లు గెలుచుకున్నా.. ఆ పార్టీకి అది పెద్ద బోనస్ అవుతుంది.! అధికార వైసీపీకి అలా కాదు.! వై నాట్ 175 అని ప్రకటించేశారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.బొటాబొటి మెజార్టీతో అధికారం తెచ్చుకుంటే సరిపోదు.. గట్టిగానే కొట్టాలి.! సర్వేల అంచనాలేమో, వైసీపీకి అంత సానుకూలంగా కనిపించడంలేదు.

పెయిడ్ సర్వేల్ని పట్టుకుని 'సిద్ధం' అంటూ బహిరంగ సభలు నిర్వహించి, చంద్రముఖి, టీ.. అంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ టైమ్ పాస్ చేస్తే, వైసీపీకి ముందు ముందు కష్టకాలమే. గట్టిగా నిలబడాలి.. ఎంతగట్టిగా అంటే, 2019 ఎన్నికల కంటే గట్టిగా నిలబడాల్సి వుంటుంది వైసీపీ.!

2019 నాటి పరిస్థితులు వేరు, ఇప్పటి పరిస్థితులు వేరు. సంక్షేమ పథకాల అమలు వ్యవహారం పక్కన పెడితే, అభివృద్ధి జీరో.! ఖచ్చితంగా ప్రజలు ఈ అభివృద్ధినీ ఓటేసేటప్పుడు పరిగణనలోకి తీసుకుంటారు.

జనసేన – టీడీపీ కాంబినేషన్ ఏమాత్రం వర్కవుట్ అయినా, వైసీపీ ఉనికికే ప్రమాదం ఏర్పడొచ్చు. ఇప్పటికే వైఎస్ జగన్ తన ప్రధాన బలాన్ని కోల్పోతూ వస్తున్నారు. తల్లి విజయమ్మ మౌనం దాల్చారు, చెల్లెలు షర్మిల దూరమయ్యారు. ఈ పరిస్థితుల్లో జగన్ ముందడుగు వేసేది ఎలా.?

మంత్రి అంబటి రాంబాబు సహా, చాలామంది వైసీపీ మంత్రులు.. పార్టీని గెలిపించే స్థాయి వున్నోళ్ళు కాదు.! ఆ స్థాయి లేనోళ్ళు మీడియా ముందుకొచ్చి టైమ్ పాస్ విమర్శలు రాజకీయ ప్రత్యర్థుల మీద చేస్తున్నారు. ప్రధానంగా పవన్ కళ్యాణ్‌ని టార్గెట్ చేస్తున్నారు.ఇదంతా జనసేనాని ట్రాప్.. దాంట్లో తేలిగ్గానే వైసీపీ పడిపోతోంది.! 'నీ చెల్లిని తిట్టిస్తున్నావ్.. నువ్వేం మనిషివి జగన్.?' అన్న జనసేనాని ప్రశ్న, జనంలోకి బలంగా వెళ్ళిపోయింది. వున్నపళంగా వైఎస్ జగన్ డ్యామేజ్ కంట్రోల్ చర్యలు చేపట్టాల్సిందే.. వేరే దారి లేదు.!

## జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు

# రేవంత్ రె..డ్డీ.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 05:

ఆంధ్రప్రదేశ్ లో మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల సమరం మొదలవబోతుంది. ఈ సారి ఎట్టి పరిస్థితుల్లో గెలిచి అధికారం చేపట్టి తీరాలని టీడీపీ–జనసేన కూటమి అన్ని ప్రయత్నాలు చేస్తుండగా..టార్గెట్ 175 అంటూ వైసీపీ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తుంది.అయితే ఒకప్పుడు టీడీపీ స్కూల్ లోనే రాజకీయ పాఠాలు నేర్చిన ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి..తన మాజీ బాస్ చంద్రబాబుకి పరోక్షంగా సహకరించేందుకు రెడీ అవుతున్నట్లు ప్రస్తుత పరిణామాలు కనబడుతున్నాయి. దీనికి కారణం తాజాగా సీఎం రేవంత్ రెడ్డి నీటి జలాల వివాదంలో సీఎం జగన్ ను డైరెక్ట్ గా ఎటాక్ చేయడమే.

మిగతాది 4లో...

# వైసీపీ నుండి రజిని విడుదల కాబోతోందా.?



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 05 :

నియోజకవర్గాల ఇన్చార్జి మార్పును వైయస్ జగన్మోహన్ రెడ్డి, వరుస పెట్టి చేస్తూ ఉండడం, వరుసగా జాబితాలను విడుదల చేస్తూ ఉండడం, ఒకటి కాదు రెండు కాదు దాదాపు 65 మంది ఎమ్మెల్యేలను మార్చడం , దాదాపు పదిమంది ఎంపీలను పార్టీ నుండి తొలగించడం ఏదైతే ఉందో దీనిలోంచి అసంతృప్తులు పుట్టుకొస్తున్నాయని చెప్పాలి.అయితే పార్టీ లో ఇలాంటివి పుట్టుకు రావడం అనేది చాలా సహజం. అయితే ఇప్పటికే చాలామంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు , ఎంపీలు రాజీనామా చేశారు, కొంతమంది జనసేన టిడిపిలకు వెళ్తుంటే మరికొందరు రాజకీయాలకే దూరంగా ఉండే పరిస్థితి కనిపిస్తుంది. ఇక ఈ కాన్సెప్ట్ దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే జగన్మోహన్ రెడ్డి ఆలోచన ఒకటే అనిపిస్తుంది. ఓటు పడితే తనని చూసి ఓటు పడాలి లేకపోతే ఓటు పడకూడదు.మధ్యలో ఉన్నటువంటి మిడిల్ మెన్స్ ఎమ్మెల్యేగాని ఎంపీలు గాని ఎవరు మధ్యలో ఉండకూడదు అనుకుంటున్నట్లు గా తెలుస్తుంది. నిజం చెప్పాలంటే ప్రజాస్వామ్యానికి ఇది అత్యంత వ్యతిరేకమైన విషయం అని చెప్పాలి. ఎందుకంటే ఎమ్మెల్యేలు అనేవారు మన తరఫున అసెంబ్లీలో మాట్లాడడానికి మనల్ని రిప్రజెంట్ చేయడానికి మన తరపున మాట్లాడుతాడు.

లేదా ఆ ప్రాంతానికి సంబంధించిన నిధులను సంపాదిస్తాడు. మన తరపున ఉన్న సమస్యలకు ఆయన పోరాటం చేస్తాడు. ఎందుకంటే ఓటర్లు డైరెక్ట్ గా జగన్ కి వెళ్లి వారి సమస్యను చెప్పుకోలేరు కదా. కానీ ఇప్పుడు జగన్ ప్రభుత్వం ఎమ్మెల్యేలను ఒక తోలుబొమ్మలాగా పక్కన పెట్టేసి కేవలం జగన్ ని చూసి ఓటు వేయాలి అనుకోవడం కచ్చితంగా ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విశ్లేషకులు అంటున్నారు. కానీ జగన్ మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా ఓపెన్ గానే జనాలకు ఓటు నాకే వేయాలి అంటూ చెప్పుకొస్తున్నారు. అదేవిధంగా చాలామంది ఎమ్మెల్యేలను కట్ చేసి పడేస్తున్నారు. అయితే ఇలా కట్ చేసిన ఎమ్మెల్యేలు చాలామంది రాజకీయాలు చేసుకోలేని పరిస్థితి లో ఆలోచిస్తున్నట్లు అర్థమవుతుంది. ఎందుకంటే వివిధ నియోజకవర్గాలలో జగన్ కు అత్యంత సన్నిహితంగా ఉండే నాయకులను కూడా జగన్ తీసి పక్కన పెట్టారు. ముఖ్యంగా ఆర్కె ని తొలగించారు. దీంతో ఆర్కే వెంటనే కాంగ్రెస్ పార్టీలోకి చేరి ఇప్పుడు షర్మిల తో చాలా క్లోజ్ గా ఉంటున్నారు. అయితే జగన్ కుటుంబానికి ఆర్కే ఎంత సన్నిహితంగా ఉండేవాడు మనందరికీ తెలిసిందే. అలాంటి వ్యక్తిని జగన్ పక్కన పెట్టాడు అంటే మిగతా వారిని అసలు పట్టించుకుంటాడా అనే అనుమానాలు పలువురికి వ్యక్తం అవుతున్నాయి.ఈ నేపథ్యంలోనే విడతల రజనీకి ఇలాంటి సమస్యలు ఎదురయ్యేలా కనిపిస్తున్నాయి. ఎందుకంటే చిలకలూరిపేటలో ఐదు సంవత్సరాలుగా మంచి గ్రిప్ సాధించిన విడతల రజిని ఇప్పుడు జగన్ తీసుకెళ్లి గుంటూరులో పెట్టడం జరిగింది. ఇక ఆమెను అక్కడ నుండి పోటీ చేయాలని కోరారు.

అయితే విడతల రజిని ను చిలకలూరిపేటలో నిలబెడితే ఐదు సంవత్సరాలుగా తన నియోజకవర్గమైన చిలకలూరిపేటలో తాను నిలబెట్టుకున్న పేరు పరపతి , ద్వారా ఓట్లు పడతాయి కదా. ఇక గుంటూరు పశ్చిమ లో నాకు ఎవరు తెలుసు నేను ఎలా ఇక్కడ పోటీ చేయగలను అనే ఆలోచనలు విడతల రజిని కి ఉన్నట్లుగా తెలుస్తోంది.అయితే అక్కడ తన సొంత పార్టీ అభ్యర్థులు కూడా ఆమెకు వ్యతిరేకంగా ఉన్నారని తెలుస్తోంది. ఇక ఇది ఇలాగే కొనసాగితే ఎన్నికల్లో ఇది ప్రభావం చూపించే అవకాశం ఉందని విడతల రజిని భావిస్తున్నట్లు సమాచారం. ఇక చిలకలూరిపేటకు తిరిగి వెళ్లిపోవాలంటే జగన్ ఒప్పుకోవడం లేదు. ఏది ఏమైనాప్పటికీ ఎన్నికలు సమీపించే లోగా తన బీఫామ్ ను చిలకలూరిపేట నుండి తెప్పించుకునే విధంగా విడుదల రజిని ప్రయత్నాలు చేస్తారని పోరాటం చేస్తారని కచ్చితంగా అర్థమవుతుంది.

# ఏపీ ఎన్నికల బరిలో నారా బ్రాహ్మణి..?



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 05:

ఏపీలో మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో అన్ని పార్టీలు ఎన్నికలపై కసరత్తులు చేస్తున్నాయి.ముఖ్యంగా టీడీపీ పార్టీ ఈసారి రాష్ట్రంలో పసుపు జెండా ఎగురవేయాలని పట్టుదలతో ఉన్నారు. ఇందుకోసం జనసేన తో పొత్తు పెట్టుకొని బరిలోకి దిగబోతుంది. ఇప్పటికే ఇరు అధినేతలు లోక్ సభ , అసెంబ్లీ ఎన్నికల తాలూకా అభ్యర్థులను ఎంపిక పై కసరత్తులు చేస్తున్నారు. ఈసారి టీడీపీ యువ నేతలకు ఛాన్స్ ఇవ్వాలని చూస్తుంది. కొంతమంది సీనియర్లను పక్కన పెట్టి వారి స్థానాల్లో కొత్త వారికీ ఛాన్స్ ఇవ్వాలని డిసైడ్ అవుతుంది. ఇందులో భాగంగా నారా బ్రాహ్మణి కి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని భావిస్తోందట.చంద్రబాబు అరెస్ట్ సమయంలో భువనేశ్వరి, నారా బ్రాహ్మణి ప్రజలతో కలిసి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. బ్రాహ్మణి ప్రసంగాలకు మద్దతు కనిపించింది. దీంతో, వచ్చే ఎన్నికల్లో నారా బ్రాహ్మణి పోటీ చేయటం ద్వారా పార్టీకి కలిసి వస్తుందనే చర్చ మొదలైంది. ప్రస్తుతం బ్రహ్మణి .. హెరిటేజ్ బాధ్యతల్లో ఉన్నారు. భువనేశ్వరితో కలిసి బిజినెస్ వ్యవహారాలు చూస్తున్నారు. ఈ సమయంలో బ్రాహ్మణి రాజకీయాల్లో పోటీకి ఆసక్తి చూపుతారా అనే వాదన కూడా పార్టీలో ఉంది. అయితే, పార్టీలో బలమైన నాయకత్వం..ఎన్టీఆర్ వారసుల బాధ్యతలు పెంచాలని చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే బ్రాహ్మణి పేరు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. బ్రాహ్మణి ని విశాఖ లేదా విజయవాడ పార్లమెంట్ స్థానంలో పోటీ చేయించే అంశం పైన చర్చ జరుగుతున్నట్లు సమాచారం.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఒక శాతం సెస్.

**-జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 05:
బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం, 1996 ననుసరించి పబ్లిక్ వర్క్స్, మున్సిపాలిటీ, లోకల్ బాడీస్, ప్లాన్ అప్రూవల్ అథారిటీస్, ఎంపీడీఓ మరియు ప్రభుత్వ రంగ సంస్థలు విధిగా ఒక శాతం లేబర్ సెస్ ను డిడక్టు చేసి ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మిక సంక్షేమ బోర్డు కు జమ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కార్మికుల సంక్షేమ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంయుక్త కార్మిక కమిషనర్ ఎం. బాలు నాయక్, ఉప కార్మిక కమిషనర్ కే వెంకటేశ్వర్లు, సహాయ కార్మిక కమిషనర్ బషీరున్నిసా బేగం తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ, ఇతర నిర్మాణాలకు సంబంధించిన వ్యయంలో ఒక శాతం సెస్ ను ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మిక సంక్షేమ బోర్డు కు జమ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను సూచించారు. అలాగే ప్రతి నెల ఒక శాతం సెస్ కు సంబంధించిన వివరాలను కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ కు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఒక శాతం సెస్ మొత్తాన్ని జమ చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని కార్మిక సహాయ కమిషనర్, కమిటీ సభ్యులను కలెక్టర్ సూచించారు

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ రవీంద్రనాథ్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 05:
నంద్యాల జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల టౌన్ డి.ఎస్.పి.ఎన్.రవీంద్రనాథ్ రెడ్డి .సాధారణ బదిలీలో భాగంగా సత్యసాయి జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తు ప్రమోషన్ పై నంద్యాల టౌన్ డి.ఎస్.పి గా బదిలీ అయిన ఎన్.రవీంద్రనాథ్ రెడ్డి . నేడు డి.ఎస్.పి గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ని జిల్లా పోలీస్ కార్యాలయం నందు పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## నూతన డిఐజి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన... నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి కర్నూలు ఫిబ్రవరి 05:
కాకినాడ ఎపిఎస్పీ 3 వ బెటాలియన్ కమాండెంట్ గా పని చేస్తూ బదిలీ పై కర్నూలు రేంజ్ డిఐజి గా వచ్చిన కర్నూలు రేంజ్ నూతన డిఐజి సిహెచ్. విజయరావ్ ని నేడు కర్నూలు, బి. క్యాంపులోని డిఐజి కార్యాలయం నందు నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డిని పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# 1-19 సంవత్సరాల లోపు పిల్లలందరిచే ఆల్బెండజోల్ టాబ్లెట్స్‌ను మింగించండి.

**-మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి.**

**-జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 05:
ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, విద్యాసంస్థల్లో చదువుతున్న 1-19 సంవత్సరాల లోపు పిల్లలందరిచే ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ను నమిలి మింగించేలా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో నులిపురుగుల నియంత్రణ గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ నులిపురుగుల కారణంగా విద్యార్థులు రక్తహీనతకు గురయ్యే ప్రమాదాన్ని నివారించేందుకు 1-19 సంవత్సరాల లోపు పిల్లలందరిచే ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ను మింగించేందుకు ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది, సంక్షేమ వసతి గృహాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 4,11,270 పిల్లలు ఉన్నట్లు గుర్తించారని ఈ నెల 9వ తేదిన ఆల్ బెండ జోల్ -400మీ.గ్రా. మాత్రలను మధ్యాహ్నము భోజనం తరువాత నమిలి మింగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 1-2 సంవత్సరాల వయసు చిన్నారులకు సగం మాత్ర మెత్తగా నూరి తల్లి పాలతో కలిపి చెంచా ద్వారా ఇవ్వాలని, 2-19 సం. వయసు పిల్లలు మధ్యాహ్నము భోజనం తరువాత ఒక మాత్రను పూర్తిగా చప్పరించి నమిలి మింగించేటట్లు అవగాహనా కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రక్తహీనతకు ప్రధాన కారణమైన నులి పురుగులను నివారించేందుకు ప్రతి విద్యార్థి ఆల్బెండజోల్ మాత్రలను తప్పక తీసుకోవాలన్నారు. పాఠశాలలకు గైరు హాజరైన విద్యార్థులకు ఈనెల 16 వ తేది మాప్ అప్ రౌండ్ లో మాత్రలువేసేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.
జిల్లా సమన్వయ కమిటీ సమావేశములో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, జిల్లా ప్రోగ్రాం అధికారులు, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిని డాక్టర్ శారద, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారి డా. చంద్రశేఖర్, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రం జిల్లా ప్రోగ్రాం అధికారి డా. కాంతారావు నాయక్, ఫామిలీ డాక్టర్ ప్రోగ్రాం అధికారి డా. జగదీశ్ చంద్ర రెడ్డి, ఆరోగ్య శ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. రుపేంద్రనాథ్ రెడ్డి, డా. సునీత, డీఈఓ సుధాకర్ రెడ్డి, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ డైరెక్టర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో సినిమా రంగంలో సౌమ్యునిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన మన షేక్ ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 05:
పదిమందికి సాయపడాలన్న పదిమందికి ఉపాధి కల్పించాలన్న ఏది ఆలోచించకుండా తన వంతు సాయం అందిస్తూ దారి చూపే ఏకైక వ్యక్తి స్టాంప్ రైటర్ షేక్ ఫరూక్ ఎన్నో ఏళ్లుగా ప్రజలకు స్టాంప్ రైటర్ గా,సినిమా రంగంలో డైరెక్టర్ గా నిర్మాతగా, ప్రజా సేవకునిగా,ఎందరికో న్యాయం చేసే ఉత్తముడుగా సౌమ్యునిగా గుర్తింపు తెచ్చుకున్న జిల్లా ప్రజలకు సుపరిచితుడు మంచి మనిషి సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ నంద్యాల చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో మంచి పేరును సాధించుకున్నారు స్టాంప్ రైటర్ షేక్ ఫరూక్ అంటేనే తెలియని వారు ఉండరు. నేడు పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న అభాగ్యులకు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలన్న ఒక మంచి ఆలోచనతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇంతటి గొప్ప మనసున్న అందరివాడు స్టాంప్ రైటర్ల సంక్షేమ సంఘానికి అధ్యక్షులుగా యువతకు సంక్షేమ సంఘానికి ఎన్నో సేవలందించారు. ఇలాంటి గొప్ప మనసున్న షేక్ ఫరుక్ కు నంద్యాల పట్టణ ప్రజలు పుర ప్రముఖులు శ్రేయోభిలాషులు స్నేహితులు సహచరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేశారు అనంతరం సుమారు మంది రక్తదానం చేశారు. ఇలాంటి సేవా గుణం కలిగి మహోన్నతమైన వ్యక్తిత్వం ఉన్న షేక్ ఫరూక్ రాజకీయాల్లోకి రావాలని యువత ఆకాంక్షిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు మరెన్నో చేయగలుగుతారని యువత ప్రత్యేకంగా కోరారు.

# జగనన్నకు చెబుదాం - స్పందన విజ్ఞప్తుల వేగవంత పరిష్కారానికి చర్యలు తీసుకోండి.

**సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 05:
స్పందన సమస్యల వేగవంత పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ నలమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి కలెక్టర్ విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి వేగవంత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందన సమస్యలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి ఫిర్యాదుదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. పరిష్కరించదగ్గ సమస్యలను ఏ మాత్రం జాప్యం చేయకుండా వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక తీసుకోవాలన్నారు. పరిష్కారం కాని సమస్యలకు సవివరమైన కారణాలు తెలుపుతూ ఎండార్స్మెంట్ ఇచ్చి విశదీకరించాలన్నారు. పత్రికలో వచ్చిన ప్రతికూల వార్తలు కూడా వెంటనే స్పందించి అదేరోజు సాయంత్రంలోగా రీజాయిన్డెర్లు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు
1)నంద్యాల పట్టణంలోని దేవనగర్ కు చెందిన సిహెచ్.అచ్చయ్య తాను బైక్ మీద వెళ్తుంటే ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగి... పూర్తిగా తీసేసారని జీవనోపాధికై పనికి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా తనకు మూడు చక్రాల సైకిల్ ఇప్పించి సహాయం చేయగలరని కోరుతూ కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించుకున్నారు.
2) నందికొట్కూరు ఎ.బి.యం పాలెం వాస్తవ్యుడు వడ్డెమాను మద్దిలేటి తనకు నందికొట్కూరు పొలిమేర సర్వే నెం. 196 లో 3 ఎకరాల ప్రభుత్వ భూమిని 45 సంవత్సరాల నుండి సాగుచేస్తున్నానని సంబంధిత పొలం తన పేరు మీద లేదని ఆన్లైన్ చేయించి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ వారికి దరఖాస్తును సమర్పించుకున్నారు.
3) కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామ కాపురస్తురాలు కె.మహేశ్వరమ్మ తాను వితంతువు పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకొంటే పేరు వచ్చింది కానీ డబ్బులు పడడం లేదని సచివాలయం సిబ్బంది పేర్కొంటున్నారని... నా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 211 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# ముత్తలూరు ప్రాథమికోన్నత పాఠశాల సమీపంలో క్షుద్ర పూజల కలకలం.

**-భయాందోళన చెందుతున్న విద్యార్థులు, రైతులు కూలీలు.**

ఆంధ్ర ప్రగతి రుద్రవరం ఫిబ్రవరి 05:
మండలంలోని ముత్తలూరు గ్రామ సమీపంలోని ప్రాథమికోన్నత పాఠశాల సమీపంలో క్షుద్ర పూజలు గుర్తుతెలియని వ్యక్తులు నిర్వహించడంతో విద్యార్థులు ,రైతులు, గ్రామస్తులు, కూలీలు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తులు వివరాల మేరకు గత కొన్ని మాసాల నుంచి ఈ ప్రాంతంలో అప్పుడప్పుడుక్షుద్ర పూజలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికీ నాలుగు సార్లు క్షుద్ర పూజలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. క్షుద్ర పూజలు నిర్వహించే చోట పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, బొమ్మ, బొమ్మపై ఇనుప శిలలు గుచ్చి, ముగ్గులు వేశారని గ్రామస్తులు తెలిపారు. బొమ్మపై ఇనుప శిలలు గుచ్చడం చూస్తే ఎవరికో చేతబడులు చేశారని, లేదా గుప్తనిధుల కోసం పూజలు చేశారా అనే అనుమానంగా ఉందని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని ఈ ప్రాంతంలో క్షుద్ర పూజలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# వార్డులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ మరియు చైర్మన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 05:
మున్సిపల్ కమిషనర్, మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్, వాటర్ ఫిట్టర్ శానిటరీ సెక్రెటరీలు వాటర్ సమస్యల పై వస్తున్న కంప్లైంట్స్ పై సంబంధిత వార్డు ప్రజలతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని ప్రజలకు తెలియజేశారు.మునిసిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా , మునిసిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , శానిటరీ సూపెర్వైసర్ , వార్డు కౌన్సిలర్స్ , శానిటరీ సిబ్బంది, రెవెన్యూ క్వార్టర్స్, విద్యానగర్ వార్డుల నందు శానిటేషన్ గ్యాంగ్ వర్క్ పనులను ( ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ) పరిశీలించి ఫోగ్గింగ్ మరియు డ్రైన్ క్లీనింగ్ పనులను పరిశీలించారు.అలాగే 7 నెలల నుంచి వాటర్ సమస్యను పట్టించుకోకుండా ఉన్న వార్డు అమెనిటి సెక్రెటరీ పై చర్యలు తీసుకోవడం జరిగింది.

# పాణ్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎక్కడ ఉందో మీరైనా చెప్పండి కలెక్టర్ సారు.

ఆంధ్ర ప్రగతి పాణ్యం ఫిబ్రవరి 05:
పాణ్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రకటించి ఏడాదిన్నర అవుతుంది అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి కానీ డిగ్రీ కళాశాల ఎక్కడుందో తెలియని పరిస్థితి ఉన్నది అని నంద్యాల జిల్లా అధ్యక్షులు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నంద్యాల జిల్లా పాణ్యం మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రకటించి సంవత్సరంనర కావస్తున్న కాలేజ్ ఎక్కడుందో తెలియదు ఎక్కడ క్లాసులు చెప్తున్నారు తెలియదు కానీ అడ్మిషన్ మాత్రం జరిగాయని అధికారులు చెప్తున్నారు. క్లాసులు జరుగుతున్నాయని చెప్తున్నారు. కానీ పాణ్యం మండలంలో ఉన్న విద్యార్థులకు డిగ్రీ కళాశాల ఎక్కడుందో కనిపించడం లేదంటూ విద్యార్థులు ఆవేదన పడుతున్నారు. ఎందుకనగా డిగ్రీ కళాశాల వచ్చింది కానీ కాలేజీ కట్టడానికి స్థలం ఎక్కడో తెలియదు క్లాసులు ఎక్కడో తెలియదు అధ్యాపకులు ఎక్కడ ఉంటారో తెలియదు. పరీక్షలు సమయంలో ఏం రాయాలో తెలియదు అని అయోమయంలో విద్యార్థులు ఉన్నారు పాణ్యం మండలం ఎస్ఎఫ్ఐ కమిటీగా వారి దగ్గరికి వెళ్లి తెలుసుకోగా మా దృష్టికి వచ్చినవి ఏమనగా గవర్నమెంట్ హై స్కూల్ లో రెండు రూములు కేటాయించి ఇదే మీ డిగ్రీ కళాశాల ఇక్కడే మీ క్లాసులు అంటూ క్లాసులు బోధిస్తున్నారు. పేరుకేమో పాణ్యం మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వచ్చింది అని గొప్పలు చెప్పుకుంటున్నారే కానీ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించి కళాశాల నిర్మిద్దామని ఆలోచన అధికారులు లేదు కానీ విద్యార్థులు అర్థం చేసుకొని గవర్నమెంట్ హైస్కూల్లో కేటాయించిన రెండు రూంలోనే క్లాసులు వింటున్నారు కానీ వింటున్న క్లాసులో దగ్గర కనీసం మౌలిక సదుపాయాలు లేవు అధ్యాపకులు లేరు ల్యాబ్లు కంప్యూటర్లు లేవు అదే విధంగా కేటాయించిన రూము పుచ్చులు బట్టి ఎప్పుడు విద్యార్థులపై ఎదిగి పడతాయో తెలియని పరిస్థితిలో విద్యార్థులు భయాందోళన గురవుతున్నారు కనుక కొత్తగా వచ్చిన కలెక్టర్ శ్రీనివాసులు మీరైనా స్పందించి పాణ్యం మండలంలో ప్రకటించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి నిర్మించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఈ రోజు స్పందన కార్యక్రమం లో



కలెక్టర్ ఆఫీస్ ముందు దర్న చేసి తరువాత కలెక్టర్ శ్రేనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. పాణ్యం మండల కమిటీగా మిమ్మల్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో పాణ్యం టీమ్ ఉపేంద్ర, రాజు, తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ చేతిపంపు ఆక్రమణ.

**-నీటి ఎద్దడి నెలకొనడంతో అధికారులు స్పందించాలని**

**బుజనూర్ గడివేముల గ్రామస్తుల విజ్ఞప్తి..**

ఆంధ్ర ప్రగతి గడివేముల ఫిబ్రవరి 05:
గడివేముల మండల పరిధిలోని బూజునూరు గ్రామ పొలిమేరలో గతంలో మంచినీటి బోరు వేసి చేతిపంపు బిగించిన అధికారులు. అయితే ఒకరు ఆశ్రమం కట్టుకొని చేతిపంపు ఆక్రమించుకొని గ్రామస్తులకు మంచినీటి సౌకర్యాన్ని ఇవ్వనని నిరాకరణ నీ బుద్ధి వచ్చిన వారికి చెప్పుకోండి ఇది నా సొంత స్థలం అంటూ డికెటి భూమిని ఆక్రమించుకున్న ఒక స్వామి గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారిన వైనంపై గ్రామస్తులు ఆగ్రహం వెంటనే అధికారులు స్పందించి చేతిపంపు ఏర్పాటు చేయాలని ఆక్రమణకు గురైన బోరును స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు మంచినీటి సౌకర్యం కల్పించాలని వెళ్లి అడిగిన గ్రామస్తులకు ఎవరు నువ్వు అంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడినట్టు గ్రామస్తులు వాపోయారు. గ్రామంలో పెద్దలను అడగండి అని చెప్పి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో రేపు కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామంటూ ప్రజలు వెనుతిరిగారు.

# అనంతపురంలో నిర్వహించనున్న సిద్ధం మహాసభను విజయవంతం చేయండి.

**-వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా.శశికళరెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 05:
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని మహిళా లోకం అంతా రానున్న ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని, 175 సీట్లలో విజయం సాధించి తీరతామని వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా.శశికళరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాంతం అనంతరపురంలో త్వరలో నిర్వహించనున్నసిద్ధం మహాసభను విజయవంతం చేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని,మహిళలు పెద్ద ఎత్తున హాజరై దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకునంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు బెక్కం శకుంతలమ్మ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా. శశికళరెడ్డి, జిల్లా అధ్యక్షరాలు బెక్క శకుంతలమ్మ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రం లోని మహిళలంతా ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని 175 స్థానాలలో విజయం సాధించేందుకు తమ వంతు కృషిచేస్తామని తెలిపారు. త్వరలో రాయలసీమ ప్రాంతం అనంతపురంలో నిర్వహించనున్న సిద్ధం మహాసభకు మహిళలు హాజరై విజయవంతం




చేయాలని పిలుపునిచ్చారు. జగనన్న మహిళా పక్షపాతి అని వెఎస్సార్ కాంగ్రేస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలలో అత్యధికంగా మహిళలకు ప్రాధాన్యత నిచ్చారన్నారు. అలాగే రాజకీయంగా, వివిధ నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50శాతం పైగా అవకాశాలు కల్పించారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం పారదర్శకంగా డీబీటీ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు బదిలీ చేస్తున్నారని అన్నారు. వివిధ పథకాలకు 2లక్షల55వేల కోట్ల రూపాయలను ప్రజల ఖాతాల్లో జమచేశారన్నారు. మహిళా సాధికారతకు పెద్ద పీటవేశారని, రాష్ట్రంలో హెూంశాఖా మంత్రిగా ఎస్సీ మహిళలకు, శాసనమండలి డిప్యూటీ చైర్పర్సన్గా మైనార్టీ మహిళలకు అలాగే నంద్యాల మున్సిపల్ చైర్పర్సన్గా మైనార్టీ మహిళలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. ఇలా అనేక పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అవకాశాలు కల్పించిన జగనన్నకు మహిళలు అండగా నిలవాలని కోరారు. వై నాట్ 175 అన్న జగనన్న మాట ఖచ్చితంగా నెరవేరుతుందని, అందరు రానున్న ఎన్నికలకు యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు విజయ, జనరల్ సెక్రటరీ షేక్ షాజహాన్, షేక్ షాకున్ బీ, సెక్రటరీ సుబ్బమ్మ, సూర్యలత, జాయింట్ సెక్రటరీ లక్ష్మి, లక్ష్మీదేవి, సర్పంచ్ రత్నమ్మ, రాజమ్మ, సుధాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ మారడం అవాస్తవం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 05:
నంద్యాల పట్టణం ఫరూక్ నగర్ కు చెందిన మస్తాన్ బాబా తెలుగుదేశం పార్టీ మారుతున్నారని అనే ప్రచారం వాస్తవం కాదని పేర్కొన్నారు.రెండురోజులుగా ప్రచార మాధ్యమాల్లో మస్తాన్ బాబా పార్టీ మారుతున్నారని పోస్టింగ్స్ వచ్చాయి.ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆయనను కలిశారు.ఈ సందర్భంగా మస్తాన్ బాబా మాట్లాడుతూ కొందరు గిట్టని వారు నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. భూమా బ్రహ్మానంద రెడ్డి కి నంద్యాల సీటు తప్పక వస్తుందని,మైనార్టీలు అన్ని వర్గాలు సహకరించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.తెలుగుదేశం,భూమా అంటేనే అభివృద్ధికి చిహ్నం అన్నారు.

# నిమ్మరాజుకు తెలుగు భాష సేవారత్న పురస్కారం



ఆంధ్ర ప్రగతి గుంటూరు ఫిబ్రవరి 05:
తెలుగు భాష విశ్వవ్యాప్తికి అధికార భాషా సంఘం, ఆంధ్ర ప్రదేశ్ తెలుగు సంఘం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో తెలుగు పత్రికా రంగంలో లబ్ద ప్రతిష్టలైన సంపాదకులు, రచయితలు, జర్నలిస్టులు 30 మందికి తెలుగు భాషారత్న సాఫల్య, తెలుగు భాష సేవారత్న పురస్కారాల ప్రదానం వైభవోపేతంగా జరిగింది. వీరిలో సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు ఉన్నారు. సభా నంతరం సహచర జర్నలిస్టులు నిమ్మరాజును సత్కరించారు. అధికార భాషాసంఘం అధ్యక్షుడు, కార్యక్రమ రథసారథి పి విజయబాబు అధ్యక్షతన జరిగిన ఈ బృహత్తర కార్యక్రమంలో సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య రాజశేఖర్, విశ్రాంత ఆచార్యులు పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ , ఆంధ్ర తెలుగు సంఘం చైర్మన్ మేడపాటి వెంకట్, సినీ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, జర్నలిజం విభాగాధిపతి ప్రొఫెసర్ జి అనిత, అకాడమీ కార్యదర్శి మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ తదితరులు పాల్గొన్నారు.ం



# చిరువ్యాపారులకు అండగా నిలిచాం... ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం.

**-మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 05:
చిరువ్యాపారులకు తాము అండగా నిలిచామని ... ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని..మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా భరోసానిచ్చారు. నంద్యాల పట్టణంలోని చిరువ్యాపారులు, గంపలపై వ్యాపారాలు చేస్తున్న వారికి మున్సిపల్ గేట్లను రద్దు చేయాలని నంద్యాల జిల్లా చిరువ్యాపారుల సంక్షేమ సంఘం ప్రతినిధుల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డిని అభ్యర్థించి వినతి అందజేయడం జరిగింది. ఈ మేరకు జనవరి నెల 31వ తేది జరిగిన మున్సిపల్ సమావేశంలో గేట్లను రద్దు చేయాలని సభలో కౌన్సిల్ సభ్యులు కోరిన మీదట కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మాణం చేస్తూ గేట్లను రద్దు చేసేందుకు అమోదం తెలియజేయడం జరిగింది. అయితే తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ కు సీఆర్ కాపీలను సమర్పించి గెజిట్లో పొందుపరచవలసి ఉందని, గెజిట్ నోటిస్ విడుదల అయ్యాక గేట్ల వసూలు ఉండదని మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా స్పష్టం చేశారు. పత్రికల్లో వచ్చిన కథనాలపై మున్సిపల్ చైర్పర్సన్ స్పందిస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి చిరువ్యాపారులు, గంపలపై వ్యాపారాలు చేసుకుంటున్నవారికి గేట్ల వసూలు విషయం పై స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ... నంద్యాల జిల్లా చిరువ్యాపారస్తుల సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి గేట్లను రద్దు చేయాలని వనతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. వీరి అభ్యర్ధనను ఇటీవల జరిగిన మున్సిపల్ సమావేశంలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా గేట్లను రద్దు చేస్తున్నట్లు కౌన్సిల్ ఆమోదం తెలియజేయడం జరిగిందన్నారు. అయితే కౌన్సిల్ నిర్ణయాన్ని అమలు పరచకుండా ఎందుకు గేట్లను వసూలు చేస్తున్నారని కొన్ని పత్రికల్లో కథనాలు రావడం జరిగిందన్నారు. ఇటీవల ఎమ్మెల్యే చెప్పినట్లుగా, అలాగే కౌన్సిల్లో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని, చిరువ్యాపారులకు తాము అండగా ఉన్నామని తెలిపారు. కౌన్సిల్లో తీసుకున్న నిర్ణయాన్ని జిల్లా కలెక్టర్ కు సీఆర్ సమర్పించి గెజిట్లో సదరు పత్రాలు విడుదల కావలసి ఉందన్నారు. గేట్ల వసూలు విషయాన్ని రాజకీయం చేయరాదని, ఎమ్మెల్యే అన్న వ్యాక్యలను వక్రీకరించడం సరికాదన్నారు. గతంలో గేట్ల వసూలు కొరకు టెండర్లు పాడిన వారు గేట్లను వసూలు చేస్తున్నారని, అయితే గెజిట్ నందు గేట్లను రద్దు చేస్తూ నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి గేట్లు రద్దు చేయబడతాయని స్పష్టం చేశారు. చిరువ్యాపారులు, గంపలపై వ్యాపారం చేసే వారు ఆందోళన చెందరాదని, అధైర్యపడరాదని, మీకు మంచి చేసేందుకు మేము ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో చిరువ్యాపారస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆకుమళ్ల రహీం, సత్యనారాయణ ఉన్నారు.



# జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు రేవంత్ రె..ఢీ.!



రేవంత్ రెడ్డి సీఎం అయి దాదాపు 2 నెలలు కావొస్తుంది. అయితే ఏపీ సీఎం జగన్ కనీసం తనకు ఫోన్ చేసి అభినందనలు తెలపలేదని రేవంత్ రెడ్డి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పడం బట్టి చూస్తే..రేవంత్ రెడ్డి ఇంకా చంద్రబాబు మనిషే అని జగన్ భావిస్తున్నాడని..అందుకే రేవంత్ రెడ్డికి ఆయన దూరంగా ఉంటున్నట్లు అర్థమవుతోంది. అయితే సీఎం అయినప్పటి నుంచి ఇప్పటివరకు నేరుగా జగన్ పేరు ప్రస్తావించి కామెంట్ చేయని రేవంత్ రెడ్డి..మరికొద్ది రోజుల్లో ఏపీ ఎన్నికలు జరుగున్న ఈ సమయంలో జగన్ పై డైరెక్ట్ అటాక్ మొదలుపెట్టారు. అది కూడా ఘాటు వ్యాఖ్యలే చేశారు. గతేడాది డిసెంబర్ లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు ఒకరోజు ముందు తెలంగాణ భూభాగంలో ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఏపీ పోలీసుల సాయంతో జగన్ ఆక్రమించుకోవాలనుకుంటే కేసీఆర్ మారు మాట్లాడలేదని విమర్శించారు. దమ్ముంటే ఇప్పుడు రావాలని జగన్ కు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

గతంలో వైఎస్ఆర్ తెలంగాణకు అన్యాయం చేశారని, పోతిరెడ్డిపాడు నుంచి నీటిని ఆంధ్రాకు నీటిని తరలించుకుపోయారని,ఆయన తనయుడు జగన్%ో% తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికి వచ్చి పంచభక్ష పరమాన్నాలు తిన్నారని, కృష్ణా నీటిపై దాదాపు 6 గంటల పాటు చర్చించి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 8 టీఎంసీల నీటిని తరలించేందుకు అనుమతి తీసుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యల వెనుక రెండు వ్యూహాలు ఉన్నట్లు కనబడుతోంది. మొదటిది.. జగన్ తో కుమ్మక్కై తెలంగాణ నీటి జలాల విషయంలో కేసీఆర్ అన్యాయం చేశారని ప్రజల్లోకి తీసుకెళ్లి తద్వారా మరికొద్ది రోజుల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో లాభపడటం..మరొకటి 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీడీపీ-కాంగ్రెస్ కూటమి ఓడిపోవడం..టీఆర్ఎస్(ప్రస్తుత బీఆర్ఎస్)అధికారంలోకి రావడం కోసం జగన్ ప్రయత్నించాడన్న ఆరోపణలున్న నేపథ్యంలోట అప్పుడు తమ ఓటమికి కారణమైన జగన్ కు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం రేవంత్ రెడ్డి ఆలోచనలాగా కనబడుతున్నది. అందులో భాగంగానే జగన్ పై డైరెక్ట్ ఎటాక్ మొదలుపెట్టి ఏపీ-తెలంగాణ మధ్య స్నేహాకపూర్వక వాతావరణం ఉండాలంటే చంద్రబాబు సీఎం అయితేనే సాధ్యం అనే రీతిలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నట్లు కనబడుతోంది. జగన్ మళ్లీ ఏపీలో గెలిచి సీఎం అయితే తెలంగాణ-ఆంధ్ర మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉంటుందనే ఆలోచనను ప్రజల ముందుంచే వ్యూహంగా రేవంత్ రెడ్డి తాజాగా జగన్ పై ఎటాక్ చేయడం తెలియజేస్తుంది. ఏది ఏమైనప్పటికీ రేవంత్ రెడ్డి దూకుడు ఏపీ రాజకీయాల్లో చంద్రబాబుకి కలిసి వస్తుందా?లేదా అన్న విషయం మరికొద్ది రోజుల్లో తేలిపోతుంది.

ఇక,ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీకి దూరంగా ఉండి.. కాంగ్రెస్ కు అనధికారిక మద్దతు ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. అయితే టీడీపీ మద్దతుదారులు ఎక్కువగా ఉండే హైదరాబాద్ ప్రాంతంలో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేసింది. అయినప్పటికి టీడీపీ మద్దతు తమకు కలిసివచ్చిందని..తమ విజయంలో టీడీపీ పాత్ర మరువలేనిదని కాంగ్రెస్ మంత్రులు,నేతలు బహిరంగంగానే అంటున్నారు. దీంతో గత ఎన్నికల్లో తమకు అండగా ఉన్న టీడీపీ రుణం తీర్చుకోవాలని రేవంత్ రెడ్డి మనసులో ఉన్నట్లు తాజాగా జగన్ పై ఎటాక్ వ్యాఖ్యలు తెలియజేస్తున్నాయి. రేవంత్ రెడ్డి తీర్చుకుంటారని..జగన్ పై బాణం ఎక్కుపెట్టి తమకు మేలు చేస్తాడని టీడీపీ శ్రేణులు గట్టిగా నమ్ముతున్నారు.

## మెగా డీఎస్సీ కాదు ఇది దగా డీఎస్సీ

**- ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు మంజునాథ్ - మెగా డీఎస్సీ అని దగా చేసిన జగన్ మోహన్ రెడ్డి**

**-మాటతప్పడం మడమ తిప్పడం సిఎంకే చెల్లు**

**- 25వేల ఖాళీలుంటే 6,100 టీచర్ పోస్టుల భర్తీకు డీఎస్సీ నిర్వహించనుండటం దారుణం**

అనంతపురం

మెగా డీఎస్సీ కాదు ఇది దగా డీఎస్సీ అని రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న వేళ నిరుద్యోగులను మభ్య పెట్టడానికి కేవలం 6,100 టీచర్ పోస్టుల భర్తీకు మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించడం దారుణమని ఎన్ఎస్ యూఐ జిల్లా నాయకులు మంజునాథ్ వాపోయారు. ఈ సందర్భంగా సోమవారం రాప్తాడు మండలంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు గత నాలుగు సంవత్సరాల నుంచి ఉరిస్తూ వచ్చిన డీఎస్సీను ఇప్పటికైనా నిర్వహించాలని మంత్రి మండలి లో నిర్ణయించడం శుభ పరిణామమే అయినా పోస్టుల సంఖ్యను భారీగా కుదించడం సరే అయితే కాదన్నారు. మెగా డిఎస్సీ కోసం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఎన్నో ఆందోళన కార్యక్రమాలను నిర్వహించి సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడి సైతం నిర్వహించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డీఎస్సీ అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకొని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు పదవి విరమణ పొందే ఉపాధ్యాయ ఖాళీలను కూడా డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వం కొత్తగా రెండు ఏళ్ళు అప్రెంటిస్ విధానం తీసుకురావడం సరైంది కాదన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్రంలో 10 లక్షల మంది అభ్యర్థులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారని వారందరి కీ న్యాయం జరగటానికి మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా జగన్ అధికారం చేపట్టిన నాలుగేళ్ల 10 నెలల కాలంలో ఉపాధ్యాయుల భర్తీని పట్టించుకోకుండా ఇప్పుడు రాజకీయ ఎత్తుగడలో భాగంగా ఎన్నికల ముందు హడావుడి చేస్తున్నారని అన్నారు. అబద్దాలు, మోసం, వంచనకు బ్రాండ్ అంబాసిడర్ అయిన జగన్.. ఎన్నికల ముందు 23 వేల ఖాళీలు ఉన్నాయి, మెగా డీఎస్సీ ఇస్తా అన్నారని గుర్తు చేశారు. గిరిజన యువతకు ప్రత్యేక డీఎస్సీ అన్నారని.. ఇప్పుడు చివరకు ప్రజాగ్రహానికి గురై ఇంటికెళ్లే ముందు 6 వేల పోస్టులు భర్తీ చేస్తానంటున్నాడని అన్నారు. “2021 – 22 నాటికి ఏపీలో 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. 12,386 పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడుస్తున్నాయని కేంద్రం పార్లమెంట్ సాక్షిగా చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా 18 వేల ఖాళీలు ఉన్నాయి కానీ 8,366 పోస్టులు భర్తీ చేస్తామని మంత్రి బొత్స అసెంబ్లీలో సెలవిచ్చారు. ఇప్పుడు అందులో కూడా 2,366 పోస్టులు కోతపెట్టి 6 వేల పోస్టులకు నోటిఫికేషన్ అంటున్నారు. మూడు వారాల్లో ఎన్నికల నోటిఫికేషన్ పరీక్ష ఇంకెప్పుడు నిర్వహిస్తారని



అన్నారు. ముఖ్యమంత్రి జగన్, విద్యామంత్రి బొత్స మాత్రం పూటకోమాట చెబుతూ చివరకు నిరుద్యోగులను నిండా ముంచేశారు అని అన్నారు. అదే విధంగా కేవలం ఎన్నికల కోసమే జగన్ ఇప్పుడు నోటిఫికేషన్ పేరుతో నిరుద్యోగుల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

ఇప్పుడు నోటిఫికేషన్ ఇస్తే పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తారు? పోస్టులు ఎప్పుడు భర్తీ చేస్తారు? ఎన్నికలు సమయానికి ఈ ప్రక్రియ పూర్తి చేయడం సాధ్యమయ్యే పనేనా? ఎంతకాలం ఈ మోసపు వాగ్దానాలు? ఇలా ఎన్నిరోజులు నిరుద్యోగులను ఇలా వంచనకు గురిచేస్తారు? చిత్తశుద్ధి లేని ఇలాంటి జిమ్మిక్కులు ఆపి సర్దుకోండి.. జగన్ మోహన్ రెడ్డి అంటూ వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నవీన్, మల్లికార్జున, రేవంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం.



గుత్తి

గుత్తి మండలం అబ్బే దొడ్డి గ్రామంలోని అనంతపురం పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. పత్తి హిమ బిందు మాట్లాడుతూ మన రాష్ట్రం బాగుండాలి అంటే 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుంటే మన రాష్ట్రం బాగుంటుంది మరియు అభివృద్ధి చెందుతుంది అని ప్రజల్లోకి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ సారి 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాకు అవకాశం ఇస్తే గుంతకల్ నియోజవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తాను మీ అందరి సహకారం నాకు కచ్చితంగా కావాలి అని గుంతకల్ నియోజకవర్గానికి అభివృద్ధి బాటలో ముందుకి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ బాబు, బాలరాజు, వలిపిర, లక్ష్మయ్య, మునీంద్ర, గోవర్ధన, భాస్కర్, లక్ష్మయ్య, అల్లిపిరా,దేవరపల్లి సర్పంచ్ ప్రతాప్, తిరుపాలు, చాగంటి గోవిందరాజులు, రామయ్య, నారాయణ, కదిరప్ప, మనోహర్, ఉమా నాయక్, రాధా, జానకి, అరుణ, మాధవి, తెలుగుదేశం కార్యకర్తలు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల సీ ఐ గా గోపీనాథ్ రెడ్డి

కొలిమిగుండ్ల: 5 ఫిబ్రవరి

పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా గోపీనాథ్ రెడ్డి బాధ్యతలు సోమవారం చేపట్టారు. కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గా పనిచేస్తున్న రమేష్ రెడ్డి ఎలక్షన్ మూమెంట్ సంధర్భంగా సంజామల మండల పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ సర్కిల్ పోలీస్ స్టేషన్గా అప్ గ్రేడ్ అవడంతో కడప జిల్లా తలమంచి పట్టణం పోలీస్ స్టేషన్లో సిఐ గా విధులు నిర్వహిస్తున్న గోపినాథ్ రెడ్డి బదిలీపై కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్కు సిఐ గా వచ్చారు .ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## రాయలసీమకు తాగునీటిని ఇస్తుంటే విమర్శిస్తున్న కాంగ్రెస్ టీడీపీకి ఆంధ్రప్రదేశ్‌లో ఓట్లడిగే హక్కులేదు



గుంతకల్

రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల రాయలసీమ జిల్లాల దాహార్తి తీరుతుంది వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

గుంతకల్ పట్టణంలో వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమకు నీళ్లు ఇచ్చే ప్రాజెక్టులను చంద్రబాబు, చంద్రబాబు అనుచరులు కోర్టులకు పోయి ఆపమనిఅడ్డుకోవడం దారుణమన్నారు. ఆయన అనుచరుడు రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏకంగా ఆంధ్రప్రదేశ్ కి నీళ్లు ఇవ్వమని అంటున్నాడన్నారు.హైదరాబాద్ వేదికగా కాంగ్రెస్ టీడీపీ పార్టీలు కుమ్మక్కయి ఆంధ్రప్రదేశ్ నీటి వాటాలపై హక్కులపై నీళ్లు రాకుండా ప్రాజెక్టులు కట్టకుండా అడ్డుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేసే కాంగ్రెస్ తెలుగుదేశం నేతలకు ఆంధ్రప్రదేశ్ లో ఓట్లడిగే హక్కులేదన్నారు. ఇక్కడ మాటలను చెప్తున్న చంద్రబాబు పవన్ కళ్యాణ్ షర్మిల తమ అధినేత సోనియా గాంధీకి ఆంధ్రప్రదేశ్ ప్రజలు తగినబుద్ధి చెప్పాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కడుతున్న ప్రాజెక్టులకు రాజధానులకు అడుగడుగుణా అడ్డుపడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను కాలరాస్తున్నారన్నారు. కనుక ఎన్నికల్లో ఈ విష కూటమికి తగిన బుద్ధి చెప్పి ఆంధ్రప్రదేశ్ నుంచి తరిమికొట్టాలన్నారు.కల్వకుర్తి పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కిం లనుండి విచ్చలవిడిగా నీళ్లను వాడుకుంటూ అక్రమంగా ప్రాజెక్టులు కట్టి రాయలసీమకు ఆంధ్రప్రదేశ్ కు నీళు రాకుండా చేసారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉన్న 5 సంవత్సరాలు కాలయాపన చేశారన్నారు. చంద్రబాబు హయాంలో ప్రాజెక్టులు కట్టింటే మనకి ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.అలాంటి వారికి రాయలసీమలో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.

## కత్తి మానుపల్లిలో 20 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక

యాడికి

యాడికి మండల పరిధిలోని కత్తిమానపల్లి గ్రామంలో జేసీ ప్రభాకర్ రెడ్డి, చవ్వా గోపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో కంబం పుల్లారెడ్డి, కేశవరెడ్డి, హనుమంతు రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి ,సుధీర్ రెడ్డి ,తిమ్మారెడ్డి, చిన్న ఓబులయ్య, పాపన్న, నరసింహరాజులతో 20 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపిలోకి చేరాయి. వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి చేయకపోవడంతో టిడిపిలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి విజయానికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమనాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి నాయకులు దడియాల ఆదినారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.